

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు'

తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్నశైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | గురువారం 08 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 18 | పేజీలు : 04, వెల రూ.2



కుమార్తె పెళ్లికి తమిళనాడు సీఎం విజయ్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

- తమిళనాడు సీఎం విజయ్‌తో ఏపీసీసీ చీఫ్ షర్మిల భేటీ
- భర్త అనిల్ కుమార్‌తో కలిసి సీఎంను కలిసిన షర్మిల
- కుమార్తె అంజలి రెడ్డి వివాహానికి విజయ్‌ను ఆహ్వానించిన దంపతులు
- వివాహ పత్రిక అందించి వేడుకకు రావాల్సిందిగా విజ్ఞప్తి

పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..

ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం


25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం

- ★ భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస
- ★ దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు
- ★ దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, మిగతా 2 లో

రాయలసీమకు ఏం చేశారు? రూ.24,000 కోట్లు ఎక్కడ? చంద్రబాబుపై రోజా ఫైర్



- రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని రోజా విమర్శ
- కరవు, చంద్రబాబు కవలలుగా అభివర్ణన
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రకటించాలని సవాల్

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు,



తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. దర్శనానికి 12 గంటలు

- తిరుమల గిరులపై భక్తజన సందోహం
- టోకెన్లు లేకుండా వచ్చిన వారికి సర్వదర్శనానికి 12 గంటల సమయం
- భక్తులతో నిండిపోయిన 31 కంపార్ట్‌మెంట్లు
- మంగళవారం నాడు శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.33 కోట్లు



విష్ణువు చివరి అవతారమైన 'కల్కి'గా మోదీ కనిపిస్తున్నారు..

భూటాన్ ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు

'వికసిత్ భారత్' అంటే 'వికసిత్ భూటాన్' కూడా అని వ్యాఖ్య

ప్రజా జీవితంలో మోదీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. మోదీని తనకు అన్నయ్యగా భావిస్తానని, ఆయనను విష్ణువు అవతారంగా కూడా చూస్తానని చెప్పారు. మోదీ 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా మిగతా 2 లో

- ప్రధాని మోదీపై భూటాన్ ప్రధాని పీఎం టోబ్గే ప్రశంసల వర్షం
- గ్లోబల్ సౌత్ గొంతుకను ప్రపంచ వేదికపై వినిపించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని వ్యాఖ్య
- 2019లోనే మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే

ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు

సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ

'మనం సాధించగలం' అంటూ మోదీ నినాదం

- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ
- 2047 నాటికి వికసిత భారత్‌తో పాటు ఐదు భారీ లక్ష్యాల ప్రకటన



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, మిగతా 2 లో

నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా

తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ

తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లుద ఉన్నాయని వెల్లడి

'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం

ఈసీపై పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం

భేటీ అనంతరం జంతర్ మంతర్‌లో నిరసనకు విపక్షాలు సిద్ధం



ఢిల్లీ: ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, మిగతా 2 లో



త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం.. బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!

- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని వ్యాఖ్య
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ
- 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపణ

యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్.. రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు

- ★ బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- ★ గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- ★ జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం



హైదరాబాద్: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం మిగతా 2 లో

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక.. రెండు డీఏలు విడుదల



- ఉద్యోగులకు రెండు పెండింగ్ డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- మొత్తం 6.37 శాతం పెరగనున్న కరువు భత్యం
- అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం

హైదరాబాద్: దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది.

ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు
సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్ల పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, బుధవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలని పిలుపునిచ్చారు. సరిగ్గా పాతికేళ్ల క్రితం, 2001 అక్టోబర్ 7న నరేంద్ర మోదీ తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కేశూభాయ్ పటేల్ తర్వాత రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రత్యేకమైన రోజును కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయకుండా, దేశం కోసం కొత్త సంకల్పం తీసుకునే రోజుగా ఆయన మలిచారు. "ఈ రోజు కేవలం గతాన్ని స్మరించుకునేది మాత్రమే కాదు, మన సంకల్పంలో కొత్త శక్తిని నింపే రోజు. మనం ఏదైనా సాధించగలమనే వాగ్దానాన్ని పునరుద్ఘాటించే రోజు" అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో పాటు మరో ఐదు కీలక లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచారు. అవి:

1. ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్‌ను నిలపడం.
2. ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి) సాధించడం.
3. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా (గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్) తీర్చిదిద్దడం.
4. ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం.
5. అంతరిక్షంలోకి మానవసహిత యాత్రను చేపట్టడం.

ప్రధాని మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రకటిస్తున్నప్పుడు, స్టేడియంలోని వేలాది మంది ప్రజలు "మనం సాధించగలం" అంటూ మిన్నంటేలా నినదించారు. ఈ ఉత్సాహం, ఆత్మవిశ్వాసం అసాధారణమైనవని ప్రధాని ప్రశంసించారు.

సంక్షోభాలను ఎదుర్కొని నిలిచాం

గతంలో సంక్షోభాలు తలెత్తినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యేదని, కానీ నేడు సంక్షోభ సమయాల్లో భారత్ చూపుతున్న పటిష్ఠత, స్థితిస్థాపకత గురించి ప్రపంచం చర్చించుకుంటోందని మోదీ అన్నారు. "ఒకప్పుడు దేశంలో విధానపరమైన స్తబ్ధత (పాలసీ పారాలిసిస్) గురించి చర్చ జరిగేది. నేడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్ గురించి మాట్లాడుకుంటున్నారు" అంటూ అప్పటి యూపీఏ-2 ప్రభుత్వాన్ని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం దేశ సామర్థ్యాన్ని తక్కువ చేయడమేనని, అందుకే భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలన్నీ 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకేనని మోదీ స్పష్టం చేశారు.


సవాళ్ల నడుమ స్ఫూర్తి నింపే ప్రయత్నం

ప్రతిపక్షాల నుంచి విమర్శలు, నిరసనలు ఎదురవుతున్న తరుణంలో, ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో, మద్దతుదారుల్లో మోదీ ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ సాగుతున్న నిరసనలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆరోపణలు, యూజీసీ మార్గదర్శకాలపై వ్యతిరేకత వంటి సవాళ్లను ప్రభుత్వం ఎదుర్కొంటోన్న నేపథ్యంలో, ప్రధాని ప్రసంగం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

అందుకు దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా: ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రభుత్వాధినేతగా తాను నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే తనకు అతిపెద్ద బాధ్యత అని, తనపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని ఆయన అన్నారు. నేడు ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ'లో పాల్గొన్న మోదీ, ఈ చారిత్రక మైలురాయి సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ, బీజేపీ జెండాలు ఊపుతూ 'భారత్ మాతా కీ జై', 'స్వాగత్ హై భాయ్ స్వాగత్ హై, మోదీజీ కా స్వాగత్ హై' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చాలామంది ఈ దృశ్యాలను తమ ఫోన్లలో బంధించేందుకు ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ మైలురాయిని చేరుకుంటానని అస్సలు ఊహించలేదు. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంపై అపారమైన విశ్వాసం ఉన్న భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ, ఇతర రాజకీయ సహచరులందరికీ నా కృతజ్ఞతలు. దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికలు ఏవైనా, గత 25 ఏళ్లుగా ప్రజలు నన్ను తమ సేవకుడిగా ఎంచుకున్నారు" అని తెలిపారు. "నాకు ప్రజలే దైవ స్వరూపం. లక్షలాది మంది దేశప్రజల నమ్మకం, కార్యకర్తల కష్టమే నాకు ఎప్పటికీ అతిపెద్ద బలం. ఈ దేశం నాకు ఎంతో ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత కూడా అతిపెద్దది. నాపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను" అని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ 25 ఏళ్ల ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉదయం ఢిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యుల (ప్రజల) సంతోషం, శ్రేయస్సు, ఆరోగ్యం కోసం ప్రార్థించినట్లు ఆయన వివరించారు. 2001 అక్టోబర్ 7న కేశూభాయ్ పటేల్ స్థానంలో నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వినాశకరమైన భూజ్ భూకంపం అనంతర పరిణామాలు, రాజకీయ, పరిపాలనాపరమైన సవాళ్లతో రాష్ట్రం సతమతమవుతున్న క్లిష్ట సమయంలో ఆయన ఆ పదవిని అలంకరించారు. 2014 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ప్రధానమంత్రిగా మోదీ హయాంలో అంతర్జాతీయంగా భారత్‌కు గుర్తింపు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం దౌత్యపరమైన సంబంధాలను బలోపేతం చేయడం, ప్రపంచంలోని ప్రధాన దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించడం, 'గ్లోబల్ సౌత్' దేశాలకు భారత్‌ను కీలక గొంతుకగా నిలబెట్టడంలో ప్రత్యేక చొరవ తీసుకుంది.

12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్



అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని అభినందిస్తూ ఏపీ కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'తల్లికి వందనం'కు రూ.10,208 కోట్లు కేటాయించి 68.05 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కల్పించడంతో పాటు.. వసతి గృహాలు, గురుకులాల డైట్ ఛార్జీలను 10 శాతం పెంచినట్లు చెప్పారు. విదేశీ, ప్రైవేట్ వర్సిటీలను ఆకర్షించే ఉన్నత విద్యా విధానం-2026, గిరిజన విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్, రేపల్లె ఆస్పత్రి విస్తరణ వంటి కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన ఆశా కార్యకర్తలకు రూ.1.50 లక్షల వరకు గ్రాట్యుటీ, కొండేపిలో గురుకులానికి 7 ఎకరాలు, ఆలయాభివృద్ధికి 7.66 ఎకరాల కేటాయింపుతో పాటు పేదల ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటు చేసినట్లు పార్థసారథి తెలిపారు.

కేబినెట్ భేటీలో 12 అంశాలకు ఆమోదం..

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటల పాటు సాగిన కేబినెట్ భేటీలో 12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. హార్టికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం రూ.20.62 కోట్ల ఖర్చు-మీ ప్రాజెక్టుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. విశాఖ మరికవలసలో గిరిజన విద్యార్థుల కోసం ××-జీజుజు, చీజుజు కోచింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీకి మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్ గైర్హాజరయ్యారు. కేబినెట్ భేటీ అనంతరం రాజధాని భూముల అంశంపై మంత్రి నారాయణకు సీఎం పలు సూచనలు చేశారు. కేటగిరీ-4, ఎండోమెంట్ భూముల అంశంపై చర్చించారు. భూములకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని సీఎం తెలిపారు.

నిబద్ధతతో పనిచేస్తే నామినేటెడ్ పదవి

150 మంది కార్యకర్తలకు అవకాశం

తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి: పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు కొందర్ని ఎవరి సిఫారసు అవసరం లేకుండా నేరుగా నామినేటెడ్ పదవులకు ఎంపిక చేయనున్నట్లు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. 2024 ఎన్నికలకు ముందు నుంచి పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఆరు కార్యక్రమాల్లో పనితీరును ప్రామాణికంగా తీసుకుని పదవులకు ఎంపిక చేస్తామన్నారు. మొత్తం ఆరు కార్యక్రమాల్లోనూ అత్యుత్తమ పనితీరు కనబరిచి, అవార్డులు అందుకున్నవారికి తొలి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఐదు, నాలుగు కార్యక్రమాల్లో అవార్డులు సాధించినవారికి అవకాశమిస్తామన్నారు. మంగళవారం ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో నిబద్ధతతో పాల్గొన్నవారిని గుర్తించి.. వారి స్థాయిని, సామర్థ్యాన్ని బట్టి రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో నియమిస్తాం. ఈ ప్రతిపాదనకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆమోదం తెలిపారు. పదవుల కోసం సుమారు 150 మందిని ప్రాథమికంగా గుర్తించాం' అని వివరించారు.

కార్యకర్తలను పట్టించుకోని ఎమ్మెల్యేలకు హెచ్చరిక

కార్యకర్తలకు మొదటి నుంచీ తెదేపా పెద్దపీట వేస్తోందని, అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని లోకేశ్ తెలిపారు. వారి సంక్షేమానికి ఇప్పటి వరకు రూ.200 కోట్లు ఖర్చు చేశామన్నారు. 'ఎమ్మెల్యేలు నిరంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ, వారికి అందుబాటులో ఉండాలని చెబుతున్నాం. మాట వినని వారిని గట్టిగానే హెచ్చరిస్తున్నాం. కూటమి పార్టీలు విస్తృత సమన్వయంలో పనిచేస్తున్నాయి. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలున్నా సర్దుబాటు చేసుకుంటూ ముందుకెళ్తాం. పార్టీ స్థాపించి నాలుగు దశాబ్దాలు దాటినా ఇంకా అన్ని జిల్లాల్లో కార్యాలయాల్లేవు. ప్రస్తుతం వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భవిష్యత్తులో నియోజకవర్గ స్థాయిలోనూ పార్టీ కార్యాలయాలు నిర్మిస్తాం. ముఖ్యమంత్రి, నేను కార్యకర్తలతో నిర్వహిస్తున్న సమావేశాలు వచ్చే డిసెంబరు నాటికి 175 నియోజకవర్గాల్లోనూ పూర్తవుతాయి. తర్వాత రెండో దఫా సమావేశాలు ప్రారంభిస్తాం. ఇటీవల నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం 40 రోజుల కార్యక్రమంగా చేశాం. భవిష్యత్తులో ఇంకా తక్కువ రోజుల్లోనే ఇంటింటికీ చేరాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు రూపొందిస్తాం' అని లోకేశ్ వెల్లడించారు.

పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..
ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది. ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది.

నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు..
వాటిని మెడల్స్ గా భావిస్తా: రాహుల్ గాంధీ

ఢిల్లీ: ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు. కాగా, మంగళవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

కుమార్తె పెళ్లికి తమిళనాడు సీఎం
విజయ్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తన కుమార్తె వివాహ వేడుకకు ఆయన్ను ఆహ్వానించేందుకు షర్మిల తన భర్త అనిల్ కుమార్‌తో కలిసి నేడు చెన్నై వెళ్లారు. అక్కడ ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం విజయ్‌ను నేరుగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. వచ్చే నెల 25న తన కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహం జరగనున్నట్లు షర్మిల తెలిపారు. ఈ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని సీఎం విజయ్‌ను సాదరంగా కోరారు. ఈ సమావేశం అనంతరం షర్మిల సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. తమకు సమయం కేటాయించిన సీఎం విజయ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆయన చూపిన ఆప్యాయత, అనురాగం ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాబోయే దంపతులకు సీఎం విజయ్ తన శుభాకాంక్షలు తెలియజేసినట్లు వైఎస్ షర్మిల వివరించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

విష్ణువు చివరి అవతారమైన 'కల్కి'గా మోదీ
కనిపిస్తున్నారు.. భూటాన్ ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. మోదీని తనకు అన్నయ్యగా భావిస్తానని, ఆయనను విష్ణువు అవతారంగా కూడా చూస్తానని చెప్పారు. మోదీ 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా కొనసాగుతూ ప్రజా సేవ చేస్తున్న తీరును కొనియాడారు. మోదీ నాయకత్వంలో పొరుగు దేశాలతో సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తోందని టోబ్గే పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకను ప్రపంచ వేదికపై బలంగా వినిపించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆఫ్రికన్ యూనియన్‌ను జీ20లో శాశ్వత సభ్యుడిగా చేర్చడంలోనూ ఆయన కృషిని ప్రశంసించారు. మోదీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే.. ఆయనను చాలాకాలంగా అన్నయ్యగా భావిస్తున్నానని తెలిపారు. తర్వాత ఆయనను మార్గదర్శకుడిగా కూడా చూసినట్లు చెప్పారు. 2019లో మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 2024లో ఢిల్లీలో మోదీని కలిసినప్పుడు తాను గతంలో చెప్పిన మాటల గురించి ఆలోచించానని, తాను తప్పుగా చెప్పలేదని తేల్చుకున్నానన్నారు. విష్ణువు చివరి అవతారమైన కల్కిగా మోదీ కనిపిస్తున్నారని టోబ్గే అన్నారు. అశాంతిని తొలగించి ధర్మాన్ని పునరుద్ధరించి కొత్త మార్పుకు నాంది పలికే అవతారమే కల్కి అని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' అంటే 'వికసిత్ భూటాన్' కూడా అని టోబ్గే వ్యాఖ్యానించారు. 2014లో ప్రధాని అయిన కొద్ది వారాల్లోనే మోదీ తన తొలి విదేశీ పర్యటనకు భూటాన్‌ను ఎంచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ పర్యటనలో భారత్-భూటాన్ సంబంధాలను 'బీ4బీ'గా మోదీ అభివర్ణించారని తెలిపారు. అంటే 'భూటాన్ కోసం భారత్.. భారత్ కోసం భూటాన్' అని వివరించారు. భూటాన్ అభివృద్ధి ప్రణాళికలకు భారత్ అందిస్తున్న సహకారాన్ని టోబ్గే ప్రశంసించారు. 13వ పంచవర్ష ప్రణాళిక కోసం భారత్ అందించే సాయాన్ని మోదీ ప్రభుత్వం రూ.10 వేల కోట్లకు పెంచిందని చెప్పారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, జల విద్యుత్, సాంకేతికత, వ్యవసాయం, వ్యాపార రంగాల్లో ఇరు దేశాల సహకారం విస్తరించిందన్నారు. భూటాన్ రాజు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ ప్రాజెక్టుకు భారత్ పూర్తి మద్దతు ఇస్తోందని తెలిపారు. రైలు మార్గాలు, సరిహద్దు మౌలిక వసతులు, విమాన, డిజిటల్ కనెక్టివిటీ అభివృద్ధి దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..
దర్శనానికి 12 గంటలు

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం ఉదయం నాటికి, శ్రీవారి దర్శనం కోసం 31 వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. మంగళవారం (అక్టోబర్ 6) ఒక్కరోజే 73,629 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 27,525 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.33 కోట్లుగా నమోదైంది. అదేవిధంగా, టీటీడీ నిన్న 3.91 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించింది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సత్రంలో 1.75 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 3,334 మందికి వైద్య సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ నేపథ్యంలో టీటీడీ తగిన ఏర్పాట్లు చేస్తోంది.

రాయలసీమకు ఏం చేశారు?
రూ.24,000 కోట్లు ఎక్కడ?: చంద్రబాబుపై రోజా ఫైర్

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, అభివృద్ధిపై కేవలం గొప్పలు చెబుతోందని ఆమె ఆరోపించారు. చిత్తూరులో మీడియాతో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ మాటలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదన్నారు. "రాయలసీమపై ప్రేమ ఉందని చెబుతారు. కానీ ఈ ప్రాంతానికి ఏం చేశారు? రూ.24,000 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టామని అంటున్నారు. అవి ఎక్కడున్నాయో ప్రజలకు చూపించండి" అని రోజా సవాల్ విసిరారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరవు, చంద్రబాబు కవలలని, ప్రస్తుత పాలనలో నీటి కొరత మరింత తీవ్రమైందని ఆమె వ్యాఖ్యానించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి, జగన్ హయాంలో చేపట్టిన సాగునీటి, వ్యవసాయ చర్యల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలని రోజా సూచించారు. 'రైజింగ్ రాయలసీమ' అంటూ నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో అధికారిక లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోటీ పడుతున్నారని ఆమె ఆరోపించారు.

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం
దసరా కానుక.. రెండు డీఏలు విడుదల

హైదరాబాద్: దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్ల

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



అనంతపురం, దరువు న్యూస్: ఉరవకొండలోని బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి క్షేమం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞాన ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడూరులో రీసర్వే పనులను పరిశీలించిన జేసీ



చిలమత్తూరు, దరువు న్యూస్: చిలమత్తూరు మండలం కోడూరు గ్రామంలో జరుగుతున్న రీసర్వే 6వ విడత గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల భూ సరిహద్దులకు సంబంధించిన అభ్యంతరాలు, వివాదాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించాలని సూచించారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించి, రైతులకు పూర్తి వివరాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఐఓఎస్ శామ్యూల్‌బాబు, డీఐఓఎస్ నరేంద్ర, మండల సర్వేయర్ కోదండపాణి, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

స్థానిక ఎన్నికలకు పక్కా ప్రణాళిక



అనంతపురం, దరువు న్యూస్: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ బుధవారం పోలీస్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీలకు ఎన్నికల భద్రతపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. గ్రామాలు, పట్టణాల్లో చిన్నపాటి వివాదాలు ఘర్షణలకు దారితీయకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాలు, వ్యక్తులను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు 'పల్లె నిద్ర' కార్యక్రమంలో అధికారులు రాత్రి బస చేసి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా జరిగేలా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి



హిందూపురం, దరువు న్యూస్: భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తాజా మార్గదర్శకాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ, నమోదు ప్రక్రియపై బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. హియరింగ్ అనంతరం తొలగించిన ఓట్లను పోలింగ్ స్టేషన్ వారీగా పరిశీలించి, మరణించినవారు, డబుల్ ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను క్షేత్రస్థాయి ఆధారాలతో నిర్ధారించాలని సూచించారు. అర్హులైన వ్యక్తుల ఓట్లు తొలగిపోయినట్లయితే నిబంధనల ప్రకారం తిరిగి నమోదు చేయించాలని తెలిపారు. 18--19 ఏళ్ల యువత, తొలిసారి ఓటర్ల నమోదును వేగవంతం చేసి, అర్హులైన వారితో ఫారం-6 ద్వారా దరఖాస్తు చేయించాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, తహశీల్దార్లు, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలి

పుట్టపర్తి, దరువు న్యూస్: జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ శాఖల అధికారులతో పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పత్రికలు, దృశ్య మాధ్యమాలు, సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి వాస్తవాలను పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో నిరంతర తాగునీటి సరఫరా, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు, జలధార, వీబీజీ రామ్ జీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.



స్థానిక ఎన్నికలకు పటిష్ట భద్రత

రౌడీషీటర్లు, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా: డీఐజీ, ఎస్పీ





పుట్టపర్తి, దరువు న్యూస్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ప్రణాళిక సిద్ధం చేయాలని అనంతపురం రేంజ్ డీఐజీ సిమోసి, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్షలో ఎన్నికల భద్రత, శాంతిభద్రతలపై సమీక్షించారు. సమస్యాత్మక, ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలు, గత ఎన్నికల్లో ఘర్షణలు జరిగిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని డీఐజీ సూచించారు. డీఎస్పీలు అన్ని గ్రామాలను స్వయంగా సందర్శించి పరిస్థితులను సమీక్షించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో రౌడీషీటర్లు, పాత నేరస్తులు, సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ సూచించారు. అవసరమైన వారిపై బైండ్‌ఓవర్ తదితర చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులు, అరెస్టులు, ఎన్‌బీడబ్ల్యూలను త్వరగా అమలు చేయాలని ఆదేశించారు. పోలీసులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురానా, సీఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ..



సోమందేపల్లి,దరువు న్యూస్ : సోమందేపల్లి మండలం మాగేచెరువు గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, మండల కన్వీనర్ వెంకటేష్ పాల్గొని1000 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాసు పుస్తకాలపైన జగన్మోహన్ రెడ్డి ఫోటో ముద్రించుకోవడం జరిగింది అన్నారు. ఎన్నికలలో హామీ మేరకు మీ భూమి-మీ హక్కు అనే నినాదంతో కూటమి ప్రభుత్వం రీసర్వే చేసి రికార్డులను ఆధునీకరిస్తూ రైతులకు క్యూఆర్ కోడ్ తో కూడిన పాసుపుస్తకాలను రైతులుకు అందజేస్తున్నామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి, నాయకులు సిద్దలింగప్ప, రామకృష్ణ,సింగల్ విండో చైర్మన్ పూల వెంకటేష్, జనసేన నాయకులు నాగరాజు,జెసిబి రంగా చెన్నాపురం అంజి,మండల సర్వేయర్ వినోద్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అపోహల నేపథ్యంలో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

పుట్టపర్తి, దరువు న్యూస్: ఈవీఎంల ద్వారా ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల్లో నెలకొన్న అపోహలు, అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని, ప్రజల విశ్వాసం కోసం బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ డిమాండ్ చేశారు. పుట్టపర్తిలోని సాయి ఆరామంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఈవీఎంలపై వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం అనేక ఈవీఎంలు ధ్వంసమైనట్లు ఎన్నికల సంఘం పేర్కొన్న నేపథ్యంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించడంలో ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని జగదీష్ తెలిపారు. 624 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఉంటే కేవలం 325 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం సరికాదన్నారు. ప్రకటించిన మండలాల్లోనూ కరువు నివారణ చర్యలు పూర్తిస్థాయిలో చేపట్టలేదని విమర్శించారు. కనీసం పశువులకు పశుగ్రాసం కూడా పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ వంటి చర్యలు చేపట్టారని, రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి అద్భుతంగా జరుగుతున్నాయని చెబుతున్న కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కరువు నేపథ్యంలో రైతులకు తక్షణమే ఉపశమన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 26న 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జగదీష్ తెలిపారు. రైతులు, ప్రజాసంఘాలు, ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే..కలిసి పని చేయండి

- వైసీపీ అధినేత వైయస్ జగన్‌ను కలిసిని పామిడి నేతలు
- స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయండి
- 2029లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం
- ఎమ్మెల్సీ మధుసూదన్, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా





పామిడి, అక్టోబర్ 07, దరువు న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నేతలందరూ కలిసి పని చేయాలని వైయసఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ఎ-ెమోహన్‌రెడ్డి తెలియజేశారు. బుధవారం తాడేపల్లి నందు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మొహన్ రెడ్డిని ఎమ్మెల్సీ మధుసూదన్, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా, లిఖిత, చైతన్య మిత్ర, రాజశేఖర్, రామాంజి, రాజశేఖర్, ధనుంజయ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి యువతను పెద్దఎత్తున భాగస్వామ్యం చేస్తూ గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని నేతలు, కార్యకర్తలు సమస్వయంతో పనిచేస్తామని తెలిపారు. 2029లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

648 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

పెనుకొండ, దరువు న్యూస్: బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు పెనుకొండ మండలం అడదాకులపల్లి గ్రామంలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రారంభించారు. తహసీల్దార్ స్వాతి ఆధ్వర్యంలో 648 మంది రైతులకు పాసుపుస్తకాలు అందజేశారు. మిగిలిన రైతులు మూడు రోజుల్లోపు సంబంధిత కార్యాలయంలో పాసుపుస్తకాలు పొందాలని అధికారులు సూచించారు. భూముల రీ-సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తూ భూ రికార్డులను ఆధునీకరించి, ూ= కోడ్‌తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీటి ద్వారా రైతుల భూ హక్కులకు మరింత భద్రత, భూ రికార్డుల్లో పారదర్శకత ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం నల్లరేగడి భూములు కలిగిన రైతులకు పప్పుశెనగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెనుకొండ ఏఓ చందన, కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ తనిఖీ



రాయదుర్గం, అక్టోబర్ 7, దరువు న్యూస్ :

నియోజకవర్గంలోని డి.హీరేహాల్ మండల కేంద్రంలోని కోట వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బుధవారం తనిఖీ చేశారు. సహాయ కలెక్టర్ సుయశ్ కుమార్‌తో కలిసి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి వసతులను పరిశీలించి, చిన్నారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. చిన్నారుల హాజరు, పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, విద్యాబోధన, పరిశుభ్రత తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో చిన్నారులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించిన ఆయన, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సంక్షేమ సేవలు అర్హులైన ప్రతి చిన్నారికి సక్రమంగా అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

శాంతిభద్రతలే తొలి ప్రాధాన్యం..

నేరాల కట్టడికి ప్రత్యేక దృష్టి

సీఐగా బి.మనోహర్ బాధ్యతల స్వీకరణ



పామిడి, అక్టోబర్ 07, దరువు న్యూస్ :

పామిడి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బి.మనోహర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు పోలీసు శాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, చట్టపరిధిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సీఐ బి.మనోహర్ సూచించారు. ప్రజల సహకారంతో శాంతియుత వాతావరణాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రిని కలసిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, అక్టోబర్ 07, దరువు న్యూస్ :

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం జీవనాడి బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించాలని, ఇప్పటికే బీటీపీ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని, అలాగే కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో 200కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను, ఇప్పటికే ప్రారంభమైన నగరవనం, కళ్యాణదుర్గం పట్టణంలో ప్రధాన రహదారిలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి పనులు పూర్తి చేయడం జరిగిందని, ఇప్పటికే ప్రధాన రహదారి వెంట బటర్ ఫ్లై లైటింగ్ ఫోల్స్, డివైడర్ మధ్యలో ఆహ్లాదాన్ని పెంపొందించే మొక్కల నాటడం జరుగుతోందని కులంకషంగా వివరించారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటు, వాల్మీకి సర్కిల్ సుందరీకరణ పూర్తి కావడంతో ప్రారంభోత్స వానికి విచ్చేయాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

పేదలకు ఉచిత వైద్య శిబిరం

హిందూపురం, అక్టోబర్ 07, దరువు న్యూస్ :



పద్మ భూషణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశానుసారం 38వ వార్డుకు సంబంధించిన సచివాలయంలో గవర్నమెంట్ డాక్టర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు సంయుక్తంగా సచివాలయంలో ఉచిత వైద్య సేవలు అందించారని మాజీ కౌన్సిలర్ నాగేంద్రమ్మ పేర్కొన్నారు. మెడికల్ క్యాంపులో వివిధ వ్యాధులకు ఎక్రేలు, స్కానింగ్‌లు ఉచితంగా అందించా రన్నారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నందు బూత్ ఏజెంట్ గణేష్, టీడీపీ నాయకులు ట్రిటిష్ మూర్తి, సుద్దకుంట అంజి, రాజేష్, నాగరాజు, ఆంజనేయులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అప్పుడు ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చింది..

ఇప్పుడు ఒక్క స్థానం కూడా ఇవ్వొద్దు

పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత దిశానిర్దేశం

క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం, ప్రజా దర్బార్

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దన్న సునీత

పాఠశాల సూతన కమిటీలకు ఎమ్మెల్యే సునీత శుభాకాంక్షలు





అనంతపురం, అక్టోబర్ 07, దరువు న్యూస్ :

గతంలో ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చి వ్యవస్థలను నాశనం చేసిం దని.. అలాంటి పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా రాకూడదని రాప్తాడు ఎమ్మె ల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె నియోజ కవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రధానంగా చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకె ళ్లాలన్నారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో మరిం త క్రియాశీలకంగా పని చేయాలని సూచిం చారు. నాయకులంతా విభేదాలు పక్కనబెట్టి కలి సికట్టుగా పనిచేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే మన లక్ష్యం కావాలని స్పష్టం చేశారు. అన్ని స్థానాల్లో మన కూటమి జెండా ఎగిరేలా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుండి ప్రజలు తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్, తాగునీరు, గ్రామాల్లోని మౌలిక వసతులకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొస్తూ అర్జీలు సమర్పించారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటూ కొన్నింటికి తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎక్కడా రాజీ పడకూడదని, అర్జీ అందిన వెంటనే సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. విధుల్లో ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.

పాఠశాల కమిటీలకు శుభాకాంక్షలు

ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంపికైన నూతన కమిటీకు ఎమ్మెల్యే పరిటాల సునీత శు భాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ గా ఎన్నికైన మండల బొమ్మయ్య, వైస్ చైర్మెన్ జి.లక్ష్మి, అలాగే ఆత్మకూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల, పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన మజ్జిగ లత, వైస్ చైర్మన్ మంజుల లు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఆయన తీసుకొచ్చిన సంస్కరణలకు అనుగుణంగా నూతన కమిటీలు బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో ముందుకెళ్లాలన్నారు.

వైసీపీ నేతలు భారీ ధర్నా

కిలోమీటర్ మేర నిలిచిపోయిన వాహనాలు

గుంతకల్లు, సెప్టెంబర్ 8, దరువు న్యూస్ :

వైసీపీ జిల్లా అధ్యక్షురాలు నైరుతిరెడ్డి నేషనల్ హైవే నుపార్టీ నాయకులు కార్యకర్తలతో దిగ్బంధం చేశారు. భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆమె వైసీపీ కార్యకర్త నాయకులతో బుధవారం భారీ రాస్తా రోకో నిర్వహించారు. దాదాపు గంట పాటు జరిగిన రాష్ట్రాలలో నేషనల్ హైవే లోని వాహనాలు కిలోమీటర్ నిలిచిపోయాయి. మంగళవారం పట్టణంలో అజంత సర్కిల్ ప్రాంతంలో భారీ వాహనం శిలాఫలకంలో ఢీకొనడం వల్ల అక్కడ నిల్చున్న వ్యక్తిపై పడడంతో ఆయన అక్కడికక్కడే మరణించిన విషయం తెలిసింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతి ఇవ్వకూడదని ఆమె డిమాండ్ చేశారు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాణి నగర్‌లో మురుగు మోత.. విషజ్వరాల బాట!

మూడు రోజులుగా రోడ్డుపై మురుగునీరు.. **అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**





పామిడి, అక్టోబర్ 07, దరువు న్యూస్ :

పట్టణంలోని వాణి నగర్‌లో మురుగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజులుగా మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ పరిసరాలను అపరిశుభ్రంగా మార్చింది. దుర్వాసనతోపాటు దోమలు పెరిగిపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి కారణం గా పలువురు విషజ్వరాల బారిన పడుతు న్నారని స్థానికులు వాపోతున్నారు. సమ స్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపిస్తున్నారు. వెంటనే మురుగునీటి ప్రవాహాన్ని అరికట్టి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వాణి నగర్ వాసులు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

వైసీపీ ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి

చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 7, దరువు న్యూస్ :



మండల కేంద్రంలోని సీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐడెంటి కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విచ్చేశారు. మండలానికి సంబం ధించి వైసీపీ అనుబంధ విభాగాలలో నియమితులైన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వైఎస్ఆర్సిపి ఐడి కార్డులను అందజేసి పార్టీ కార్యక్ర మాలకు గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే పూర్తిస్థాయిలో ఎన్నికలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతుల సాగునీటి హక్కుల కోసం వైఎస్ఆర్సిపి నిరంతరం పోరాడుతుంది ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ప్రజల అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకుని అభ్యర్థుల ఎంపికను చేపట్టాలని సూచించారు ప్రజలలో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు, కన్వీనర్లు, ఎంపీపీలు, సర్పంచులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

9న మండల స్థాయి వైసీపీ సమావేశం

- ముఖ్యఅతిథులుగా వైసీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు తదితరులు



అమరాపురం, అక్టోబర్ 07, దరువు న్యూస్ :

ఈనెల 9న శుక్రవారం అమరాపురంలో మండల స్థాయి వైసీపీ విస్తృత స్థాయి సమావేశంను నిర్వహించనున్నట్లు వైసీపీ శ్రేణులు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పిలుపు మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రెడ్డప్ప వారి రమేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం అబ్జర్వర్ రఘునాథ్ రెడ్డి వారి పర్యవేక్షణలో మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాయలసీమ ఎత్తిపోతల పథకం టాస్క్ ఫోర్స్ జిల్లా కో ఆర్డినేటర్, హెచ్‌కేఆర్ డెవలపర్స్ అధినేత హలుకూరు కాంతరాజు, వైసీపీ ఇన్‌చార్జ్ ఈరలక్కప్పలు హాజరవుతారన్నారు. అమరాపురం పట్టణంలోని వీరశైవ కల్యాణ మండపంలో శుక్రవారం వైసీపీ మండల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేయనున్నారు. కావున గ్రామస్థాయి, మండల స్థాయి కమిటీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా వారు కోరారు. అదేవిదంగా మండలంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ ఐడి కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమానికి మండలంలోని రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి కమిటీల కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మండలంలోని సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

శాస్త్రీయ విద్యాభివృద్ధే జేవీవీ లక్ష్యం

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ఆకాంక్ష



అనంతపురం, అక్టోబర్ 07, దరువు న్యూస్ :

శాస్త్రీయ దృక్పథంతో కూడిన విద్యాభివృద్ధి ధ్యేయంగా జనవిజ్ఞాన వేదిక లక్ష్యం కావాలని, అందుకు అనుగుణంగా మరింత ఎక్కువగా కార్యక్రమాలు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ ఆకాంక్షించారు. జేవీవీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సంగమేష్ నగర్‌లోని జిల్లా కార్యాలయం నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. శాస్త్ర విజ్ఞానంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి చెందటానికి ముందుగా ప్రజల్లోనూ ముఖ్యంగా విద్యార్థుల్లోనూ నెలకొన్న మూఢనమ్మకాలను, అపోహలను తొలగించేందుకు మనమంతా కృషి చేయాలని ఆయన కోరారు. సైన్స్ అభివృద్ధి చెందడం ద్వారానే సమాజంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించే కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక ఏర్పడిన ఈ 40 సంవత్సరాల కాలంలో విద్యార్థులతోనే ఎక్కువగా కలిసి పని చేసిందని, పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి చెకుముకి సైన్స్ సంబరాలు గురించి తెలుసునని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో జెవివి ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమాల రూపకల్పన కోసం ఈనెల 11న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశం నిర్వహిస్తామని అందులో ప్రతి సభ్యుడు కూడా పాల్గొనాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీర రాజు తెలిపారు. అనంతరం చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతమైనందుకు మాజీ ఎమ్మెల్సీకి "జ్ఞాపిక"ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్, జిల్లా అధ్యక్షులు కె.చిత్తప్ప, నగర అధ్యక్షులు కె.ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన





రాయదుర్గం, అక్టోబర్ 7, దరువు న్యూస్ :

నియోజకవర్గంలోని డి.హీరేహాల్ మండలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బుధవారం విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని కోట వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ పిల్లలకు అందిస్తున్న ఆహార మెనూ, భోజన వసతులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం డి.హీరేహాల్ మండల కేంద్రంలోని గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. స్వచ్ఛత కార్యక్రమం కింద చేపడుతున్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల పనితీరు, రుణాల వసూళ్లు, ఆర్థిక పురోగతి, బకాయిల వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మడేనహళ్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, ఏ ఒక్క విద్యార్థి చదువు మధ్యలో మానివేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ పర్యటనలో సహాయ కలెక్టర్ సుయశ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస నాయక్, ఏపీఎం రామకృష్ణ, సమాఖ్య సమన్వయకర్తలు, యానిమేటర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.